క్లుప్తంగా

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్



పర్వతగిరి : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలోని రౌడీషీటర్లకు ఎస్సై గుగులోతు వెంకన్న పోలీస్‌స్టేషన్‌లో సోమవారం కౌన్సెలింగ్ చేశారు. అసాంఘిక కార్యకలాపాలకు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని స్పష్టం చేశారు. శాంతియుత వాతావరణలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని సూచించారు.

పూర్వవిద్యార్థుల సమ్మేళనం



గీసుకొండ : మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో సోమవారం పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా 1991–92 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు కుటుంబాలతో పాల్గొని సందడి చేశారు. నాటి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాటి హెచ్‌ఎం ఇరుకుల్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు సయ్యద్ అలీ అక్బర్, దశరధం, దేవేంద్రాచారి, రమణాచారి, మోహన్‌రెడ్డి, జ్ఞానకుమారి, సత్యనారాయణ, తాబేటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విరాళం



పర్వతగిరి : మండల పరిధిలోని వడ్లకొండలోని రంగనాయకులస్వామి గుట్ట ఆవరణలో చేపట్టిన శ్రీసీతారామాంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి నవజీవన సొసైటీ ఇన్‌చార్జ్ దాడి లింగయ్య–నిర్మల దంపతులు రూ.25 వేల 116 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ బాధ్యులకు లింగయ్య దంపతులు సోమవారం నగదు అందజేశారు. దాతలను కమిటీ బాధ్యులు అభినందించారు.

నివాళి

నర్సంపేట : పట్టణానికి చెందిన గొర్రె సూరయ్య, వల్లభ్‌నగర్‌కు చెందిన మడికొండ ప్రభాకర్, ఇమ్మడి సామ్యూల్ మృతదేహాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, అధికార ప్రతినిధి గుంటి వీరప్రకాశ్, మాజీ వార్డు సభ్యులు మెరుగు సాంబయ్య, గాజుల రమేశ్, నాయకులు బాణాల శ్రీనివాస్, లక్కర్సు రమేశ్, నాడెం నాగేశ్వర్, శ్రీరామోజు మురళి, బాబా, బిట్ల మనోహర్, నాంపల్లి వెంకట్‌గౌడ్, పెద్దపల్లి శ్రీనివాస్, ములుకల మనీశ్, యూత్ కమిటీ పట్టణ అధ్యక్షుడు షఫిక్, నాయకులు నిమ్మలబోయిన శ్రీను, దేశిసాయి పటేల్, మేడం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్లవాడలో..

నెక్కొండ : మండలంలోని రెడ్లవాడకు చెందిన రిటైర్డ్ ఉద్యోగి ఎట్టం పిచ్చయ్య (76) మృతి చెందగ ఆయన మృతదేహానికి టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని రంజిత్‌రెడ్డి, నాయకులు పరామర్శించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు గటిక మల్లయ్య, కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్, మాజీ ఎంపీపీ ఆవుల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్కల్‌చెడలో..

చెన్నారావుపేట : మండలంలోని అక్కల్‌చెడ గ్రామానికి చెందిన హచ్య అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందగా అతడి మృతదేహానికి ఆ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ సోమవారం పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుమారుడైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఉపసర్పంచ్ వీరూనాయక్‌ను, బాధిత కుటుంబాన్ని గోపాల్‌నాయక్ పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు పులిశేరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని, నాయకులు రమేశ్, వెంకన్న, అశోక్, భద్రు, బాలు, సారయ్య, కయాజ్ తదితరులున్నారు.

పరామర్శ

పర్వతగిరి : మండలంలోని బట్టుతండాకు చెందిన అసవత్ రవి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని బీజేపీ జిల్లా నాయకుడు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు సోమవారం పరామర్శించారు. తొలుత నాయకులు చింతనెక్కొండ, శ్రీనగర్ గ్రామాల్లోని పెద్దలను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కుడికాల శ్రీధర్, మాజీ ఎంపీపీ రంగు రంజితకుమార్‌గౌడ్, యాదవ సంఘం జిల్లా నాయకులు చీమల భిక్షపతి యాదవ్, నాయకులు బొట్ల మధు, దబ్బెట యాలాద్రి తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర



రాయపర్తి: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కిషన్



నెక్కొండ : దీక్షకుంటలో ప్రారంభిస్తున్న ఏపీఎం



చెన్నారావుపేట : పాపయ్యపేటలో..



సంగెం : పల్లారుగూడలో..



నల్లబెల్లి : నారక్కపేటలో..

రాయపర్తి : ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని ఎంపీడీఓ గుగులోతు కిషన్‌నాయక్ చెప్పారు. మండలంలోని పెర్కవేడులో లక్ష్మీప్రసన్న గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. దళారులను నమ్మవద్దని చెప్పారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : మండలంలోని దీక్షకుంటలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఐకేపీ ఏపీఎం శ్రీనివాస్ ప్రారంభించి మాట్లాడారు. క్వింటా ‘ఏ’ గ్రేడ్ ధాన్యానికి రూ.2203, బీ గ్రేడ్‌కు రూ.2183 ధర లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి భానుప్రకాశ్, సీసీ శారద, వీఓలు భూలక్ష్మి, విమల, మధులత, వీఓఏలు ఏకాంబ్రం, మధూకర్, తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండలంలోని పాపయ్యపేటలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఏపీఎం ఈశ్వర్ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు కర్దూరి హైమ, వీఓఏ అధ్యక్షురాలు కత్తి అనిత, కొక్కు యమున, సీసీ సుజాత, కట్టయ్య, అనిత, స్వరూప, రజిత, బుర్ర సుదర్శన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సంగెం : మండలంలోని పల్లారుగూడలో సంఘమేశ్వర (ఎస్‌పీసీ) మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి (ఏఓ) యాకయ్య ప్రారంభించి మాట్లాడారు. రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం కిషన్, ఎఫ్‌పీసీ అధ్యక్షురాలు లక్ష్మి, సీసీ బొజ్జ సురేశ్, పంచాయతీ కార్యదర్శి అజయ్, వీఓ నాయకులు జ్యోతి, సృజన, శ్వేత, పద్మ, స్వరూప, మంగమ్మ, వీఓఏలు యాకయ్య, రజిత, తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండలంలోని నారక్కపేటలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఏపీఎం సునీతతో కలిసి మదర్ తెరిస్సా మండల సమాఖ్య అధ్యక్షురాలు ఊటుకూరి భాగ్యలక్ష్మి ప్రారంభించి మాట్లాడారు. తూకంలో అక్రమాలకు పాల్పడవద్దని నిర్వాహకులకు సూచించారు. వేసవి కాలం నేపథ్యంలో వసతులు కల్పించాలని చెప్పారు. కార్యక్రమంలో గ్రామైఖ్య సంఘాల అధ్యక్షులు సంధ్య, లక్ష్మి, కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జ్ రమ, ఏఈఓ భారతి, పంచాయతీ కార్యదర్శి రహీమ్, వీఓఏ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

‘పోస్టుమార్టం’కు వసతులు కరువు

● విద్యుత్, తాగునీరు లేక ఇక్కట్లు



వర్ధన్నపేట : పట్టణంలోని సంగెపు వాగు వద్ద నిర్మించిన పోస్టుమార్టం భవనానికి కనీస వసతులు కరువయ్యాయి. భవనాన్ని ప్రారంభించి నెలలు గడచినా విద్యుత్, తాగునీటి వసతి కల్పించని దుస్థితి నెలకొంది. ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలోని పాత పోలీస్‌స్టేషన్ భవనంలో గతంలో పోస్టుమార్టం భవనం ఉండేది. కనీస సౌకర్యాలు లేకపోవడంతో అక్కడికి వచ్చిన ప్రజలు ఇబ్బంది పడుతుండడంతో నాటి ప్రభుత్వం సంగెపు వాగు వద్ద ఉన్న స్మశాన వాటిక ఆవరణలో పోస్టుమార్టం భవన నిర్మాణానికి నిర్ణయించింది. ఈ క్రమంలోనే రూ.15 లక్షల వ్యయంతో భవనం నిర్మించారు. గతేడాది నవంబర్ 4న నాటి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో కలిసి అప్పటి ఎమ్మెల్యే అరూరి రమేశ్ ప్రారంభించారు. నాటి నుంచి రోడ్డు ప్రమాదంలో, ఆత్మహత్యలు, హత్యలు తదితర కారాణలతో మృతి చెందిన వారి దేహాలకు నూతన భవనంలో పోస్టుమార్టం చేస్తున్నారు. కాగా భవనంలో విద్యుత్, తాగునీటి వసతులు కల్పించలేదు. దీంతో పోస్టుమార్టం కోసం వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక అత్యవసర పరిస్థితుల్లో రాత్రి వేళ పోస్టుమార్టం చేయాల్సి వస్తే వైద్యులకు, సిబ్బందికీ సమస్యలు తప్పడం లేదు. కనీసం విద్యుత్, తాగునీటి వసతి కల్పించకపోవడంతో ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పోస్టుమార్టం భవనానికి అవసరమైన మౌలిక వసతులను వెంటనే కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

బీజేపీ పార్లమెంట్ ఎన్నికల మండల కన్వీనర్‌గా అనిల్



రాయపర్తి : బీజేపీ పార్లమెంట్ ఎన్నికల మండల కన్వీనర్‌గా మండల కేంద్రానికి చెందిన నూనె అనిల్‌ను జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ నియమించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో విలేకరులతో అనిల్ సోమవారం మాట్లాడారు. పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లేలా కృషి చేస్తామన్నారు. తననను నియమించినందుకు అధ్యక్షుడు రవికుమార్‌కు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రమాదవశాత్తు నిప్పంటుకుని మొక్కజొన్న పంట దగ్ధం

చెన్నారావుపేట : ప్రమాదవశాత్తు నిప్పంటుకుని మొక్కజొన్న పంట దగ్ధమైన ఘటన మండలంలోని బాపునగర్ శివారులో సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. ఎల్లాయగూడెంకు చెందిన కర్రె రమేశ్ బాపునగర్‌లోని ఒకటిన్నర ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేస్తున్నాడు. పంట కోతకు వచ్చింది. ఈ క్రమంలో సమీపంలోని ఓ రైతు అతడి మొక్కజొన్న చొప్పకు నిప్పుపెట్టగా మంటలు విస్తరించి రమేశ్‌కు చెందిన పంటకు నిప్పంటుకుంది. సుమారు రూ.1.20 లక్షల నష్టం జరిగినట్టు రమేశ్ మీడియా ఎదుట వాపోయాడు.

అనారోగ్యంతో గీత కార్మికుడి మృతి

పర్వతగిరి : మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు దొంతి మల్లయ్య (60) అనారోగ్యంతో బాధపడుతూ ఎంజీఎంలో సోమవారం మృతి చెందాడు. ఆయన కులవృత్తిలో భాగంగా చెట్టు ఎక్కుతుండగా అనారోగ్యానికి గురి కాగా ఆదివారం రాత్రి వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలో చేర్చారు. ఆయన పరిస్థితి విషమించి సోమవారం మధ్యాహ్నం మృతి చెందాడు.

ఆర్థికసాయం

చెన్నారావుపేట : మండల కేంద్రానికి చెందిన గాదెగోని సదయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి సదయ్య కుమారుడు రాజుకు పదో తరగతి నాటి స్నేహితులు సోమవారం రూ.7,200 నగదు అందజేశారు. తొలుత సదయ్య చిత్రపటానికి నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో రాజు స్నేహితులు కెంచ ప్రవీణ్, అన్న బీరయ్య, వల్ల వేణు, పులిశేరు రాజేందర్, పల్లకొండ తిరుపతి, కెంచ అనిల్, రాసమల్ల సతీశ్, నల్లతీగెల శ్రీనివాస్, ప్రవీణ్, రమేశ్, యోగేశ్వర్, జగదీశ్, రాజ్‌కుమార్, రాజు, జగన్‌మోహన్, కార్తీక్, సురేందర్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికార ప్రతినిధికి సన్మానం



నర్సంపేట : రవీందర్‌ను సన్మానిస్తున్న నాయకులు



పర్వతగిరి : శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న నాయకులు

నర్సంపేట : కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధిగా నియమితులైన తక్కళ్లపల్లి రవీందర్‌రావును ఆ పార్టీ కార్యాలయంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు రాజేందర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్ మాట్లాడారు. రవీందర్‌రావు సుమారు 25 ఏళ్లుగా ప్రజాసేవ చేస్తున్నారని చెప్పారు. రెండు పర్యాయాలు పీఏసీఎస్ చైర్మన్‌గా పని చేశారని తెలిపారు. ఖానాపురం ఎంపీపీగా, పార్టీ నియోజకవర్గ కన్వీనర్‌గా కొనసాగుతున్నారని వివరించారు. అధిష్టానం ఆయన సేవలను గుర్తించి అధికార ప్రతినిధిగా నియమించిందని చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, ఉపాధ్యక్షుడు వేముల సారంగంగౌడ్, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మసూద్, నియోజకవర్గ మైనార్టీ కన్వీనర్ బాబా, మాజీ వార్డు సభ్యుడు గాజుల రమేశ్, పట్టణ కార్యదర్శులు నాడెం నాగేశ్వర్, నాంపల్లి వెంకట్‌గౌడ్, కిసాన్ సెల్ పట్టణ అధ్యక్షుడు ముత్తినేని వెంకన్న, నాయకులు లక్కాసు రమేశ్, దండెం రతన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మండల అధ్యక్షుడికి..

పర్వతగిరి : కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన నేపథ్యంలో జాటోతు శ్రీనివాస్‌నాయక్‌ను మండల కేంద్రంలో ఆ పార్టీ అనుబంధ ఎస్సీ సెల్ నాయకులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరుకుడు రవీందర్, పార్టీ సీనియర్ నాయకులు మాసాని యాకూబ్, జిల్లా కనకయ్య, సైదులు, చర్ల వెంకన్న, తాళ్ల రవి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

5 నుంచి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

పర్వతగిరి : మండలంలోని వడ్లకొండలో ఈనెల 5 నుంచి 7వ తేదీ వరకు బాబు జగ్జీవన్‌రామ్ యూత్ అసోసియేషన్, తెలంగాణ అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి కబడ్డీ క్రీడాపోటీలు నిర్వహించనున్నట్టు కమిటీ అధ్యక్షుడు మంద రాము, గౌరవ అధ్యక్షుడు చెడబాక రాజు, అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు చెదపాక రాజు, గౌరవ అధ్యక్షుడు వల్లందాసు రమేశ్ క్రీడా కమిటీ ఉపాధ్యక్షులు కుమారస్వామి, కార్యదర్శి వల్లందాస్ రాజ్‌కుమార్, వల్లందాస్ వెంకన్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఎంట్రీ ఫీజు రూ.500 చెల్లించాలని పేర్కొన్నారు. ప్రథమ బహుమతిగా రూ.20 వేల 116 నగదుతోఆపటు షీల్డ్‌ను ఆరూరి గట్టుమల్లు జ్ఞాపకార్థం మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్–కవిత దంపతులు, ద్వితీయ బహుమతిగా రూ.15 వేల 116తోపాటు షీల్డ్‌ను వల్లందాసు లచ్చమ్మ–కొమురయ్య, మంద పూలమ్మ–రామస్వామి జ్ఞాపకార్థం వల్లందాసు ఉపేంద్రస్వామి, సునీత, వెంకన్న, మంద రాములు లక్ష్మణ్, తృతీయ బహుమతిగా రూ.10 వేల 116 నగదుతోపాటు షీల్డ్‌ను మంద లచ్చమ్మ–బొందయ్య జ్ఞాపకార్థం మంద రాజేశ్వరి–సుమన్, చతుర్థ బహుమతిగా రూ.8వేల 116తోపాటు షీల్డ్‌ను పట్టాపురం మల్లయ్య, మనోహర్ జ్ఞాపకార్థం మాజీ ఎంపీటీసీ పట్టాపురం తిరుమల, మాజీ ఏఎంసీ డైరెక్టర్ ఏకాంతంగౌడ్ అందజేస్తారని వివరించారు. వివరాల కోసం సెల్ నంబర్లు 8008200905, 9491672037, 9705133125, 9100201192ల్లో సంప్రదించాలని సూచించారు.

‘నవోదయ’ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ



సంగెం : విద్యార్థిని అభినందిస్తున్న హెచ్‌ఎం సురేశ్‌కుమార్, ఉపాధ్యాయులు

సంగెం : మండలంలోని కాపుల కనిపర్తి గ్రామంలోని వికాస్ అప్పర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థి శాఖమూరి అనుదీప్ జవహర్ నవోదయ గురుకుల ప్రవేశ పరీక్షలో ప్రతిభ చాటి సీటు సాధించాడు. ఈ సందర్భంగా విద్యార్థిని హెచ్‌ఎం పెండ్యాల సురేశ్ కుమార్, ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణలో సోమవారం అభినందించారు.

మండలం నుంచి ఇద్దరు ఎంపిక

నెక్కొండ : మండల కేంద్రంలోని విద్యోదయ హైస్కూల్ విద్యార్థి రాపాక మధు, స్నేహప్రగతి హైస్కూల్ విద్యార్థి వర్కాల నిత్యశ్రీ నవోదయ గురుకుల స్కూల్‌లో విద్య అభ్యసించడానికి ఎంపికయ్యారని ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు చల్లా నాగార్జునరెడ్డి, కోడూరి అశోక్‌కుమార్ వేర్వేరు ప్రకటనల్లో మీడియాకు తెలిపారు.

వేడుకగా కంఠమహేశ్వరుడి కల్యాణం



తలపై బోనాలతో ఊరేగింపుగా తరలివస్తున్న మహిళలు

నల్లబెల్లి: మండల కేంద్రంలో కంఠమహేశ్వరస్వామి కల్యాణాన్ని సోమవారం కనుల పండువగా నిర్వహించారు. రేణుకా ఎల్లమ్మ, జమదగ్ని, కంఠమహేశ్వరస్వామి, సుమాంబ దేవతల ఆలయ వార్షికోత్సవం సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం పుట్టమట్టి తీసుకెళ్లి రేణుకాఎల్లమ్మను ప్రతిష్ఠించారు. మహిళలు పెద్దఎత్తున బోనాలతో వెళ్లి నైవేద్యం సమర్పించారు. గౌడ కులస్తులు మొకు, ముస్తాదులకు పూజలు చేశారు. స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. కార్యక్రజుమంలో మాజీ సర్పంచ్ నానబోయిన రాజారాం, గౌడ సంఘం అధ్యక్షుడు గాదెగాని రమేశ్, సభ్యులు ముత్యాల చిన్న కొమురయ్య, సట్ల శ్రీనివాస్, తడుక అశోక్, ముత్యాల సుభాష్, బూర రామన్న, చుక్క సాంబయ్య, సుదగాని శంకర్, సుద్దాల ఆనందం, ముత్యాల కుమార్, రవికుమార్, పెరుమాండ్ల కోటి, మేడిపల్లి ఐలయ్య, లక్ష్మణ్, సట్ల రమేశ్, నాగపురి రమేశ్, తడుక అనిల్, కోయల వీరన్న, కోయల అశోక్, దిండు బాబు, బూర సాయి కుమార్, సుద్దాల రాము, కొటగిరి లక్ష్మణ స్వామి పాల్గొన్నారు.

పోలింగ్ అధికారుల పాత్ర కీలకం

● అదనపు కలెక్టర్ సంధ్యారాణి



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సంధ్యారాణి

నర్సంపేట రూరల్ : ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి స్పష్టం చేశారు. నర్సంపేట మండలం లక్నెపల్లి గ్రామ శివారులో ఉన్న బిట్స్ కళాశాలలో మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని నర్సంపేట అసెంబ్లీ సెగ్మెంట్ ప్రిసైడింగ్ (పీఓ), అసిస్టెంట్ ప్రిసైడింగ్ (ఏపీఓ) అధికారులకు సోమవారం ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ శిబిరంలో ఆమె మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో విధులు నిర్వర్తించే సిబ్బంది ఎలాంటి సందేహాలు ఉన్నా నివృత్తి చేసుకోవాలని చెప్పారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిబ్బందికి తొలి విడత శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. బ్యాలెట్, కంట్రోలింగ్ యూనిట్, వీవీ ప్యాట్‌లు తదితర అంశాలపై అధికారులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పీఓలకు సెక్టార్ అధికారులు పూర్తి సహకారం అందిస్తారని తెలిపారు. ఎన్నికల్లో విధులు నిర్వర్తించే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయాలని సూచించారు.

ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు



నర్సంపేట రూరల్ : మాట్లాడుతున్న సారయ్య



వర్ధన్నపేట : ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపీడీఓ

నర్సంపేట రూరల్ : ఓటు రాజ్యాంగం ద్వారా లభించిన హక్కు అని స్వీప్ నోడల్ అధికారి కొర్ర సారయ్య తెలిపారు. మండలంలోని లక్నెపల్లి గ్రామ శివారులోని బాలాజీ టెక్నో స్కూల్ విద్యార్థులతో కలిసి సోమవారం నిర్వహించిన ర్యాలీ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 18 ఏళ్లు నిండిన ప్రతీఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని ప్రజాస్వామ్య పరిరక్షణకు బాటలు వేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులు, వయోవృద్ధులకు ఇంటి నుంచే..

వర్ధన్నపేట : దివ్యాంగులు, పోలింగ్ కేంద్రానికి రాలేని వయోవృద్ధులకు ఇంటి నుంచే ఓటేసే సదుపాయం కల్పిస్తున్నట్లు ఎంపీడీఓ వెంకటరమణ తెలిపారు. మహిళా సమాఖ్య హాలులో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు. ఓటర్లందరూ ఓటేసే దిశగా ప్రభుత్వం సదస్సులు నిర్వహిస్తోందని చెప్పారు. ఓటేసే క్రమంలో అధికారులు సహకరిస్తారని తెలిపారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. సదస్సులో స్వీప్ నోడల్ అధికారి సత్యవాణి, ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీదేవి పాల్గొన్నారు.

‘ఉపాధి’లో వసతులు కల్పించండి



కూలీలతో మాట్లాడుతున్న ఇస్మాయిల్

సంగెం : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న కార్మికుల కోసం పని ప్రదేశాల్లో తాగునీటి, నిలువ నీడ, తదితర మౌలిక వసతులు కల్పించాలని ఎంసీపీఐ(యూ) మండల కార్యదర్శి ఇస్మాయిల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కుంటపల్లి, సంగెం గ్రామాల్లో జరుగుతున్న పనులను ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలోని బృందం సోమవారం సందర్శించి పరిశీలించింది. ఈ సందర్భంగా ఇస్మాయిల్ మాట్లాడారు. కూలీలు మండుటెండలోనూ పని చేస్తున్నారని ఆందోళన వెలిబుచ్చారు. నిలువ నీడ, తాగునీరూ అందించడం లేదన్నారు. రెండు సార్లు హాజరు నమోదు సాకుతో మధ్యాహ్నం 12 గంటల వరకు ఎండలోనే పని చేయిస్తున్నారని చెప్పారు. రెండు నెలల కూలి సైతం పెండింగ్‌లో ఉందని తెలిపారు. ఇకనైనా ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం స్పందించి ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు పెండింగ్ వేతనాలు చెల్లించడంతోపాటు ఎండాకాలం నేపథ్యంలో ఉదయం 10 గంటల వరకే పని చేయాలని, పని ప్రదేశాల్లో వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చెన్నారావుపేట : మండలంలోని ఉప్పరపల్లి ఫీడర్ లైన్ మెయింటెనెన్స్ పనులు జరుగుతున్న క్రమంలో నేడు (మంగళవారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ డీఈఈ శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉప్పరపల్లి ఉపకేంద్రం పరిధిలోని గ్రామాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తామని పేర్కొన్నారు. రైతులు, ప్రజలు సహకరించాలని కోరారు.

వర్ధన్నపేట : పట్టణంలోని రాజస్థాన్ వీధి పరిధిలో నేడు (మంగళవారం) ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని సబ్ ఇంజనీర్ దయాకర్ తెలిపారు.

పర్వతగిరి : మండలంలోని చౌటపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని చౌటపల్లి, కొంకపాక, సోమారం, జమాల్‌పురం, గుంటూరుపల్లి గ్రామాల్లో నేడు (మంగళవారం) ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని విద్యుత్ శాఖ ఏఈ రవి ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ట్రాక్టర్ యూనియన్ కార్యవర్గం ఎన్నిక



చెన్నారావుపేట : మండల కేంద్రంలోని సుభాశ్ చంద్రబోస్ ట్రాక్టర్ డ్రైవర్స్ యూనియన్ కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లక్క ఇంద్రయ్య, ఉపాధ్యక్షుడిగా బొమ్మకంటి రాజు, కార్యదర్శిగా వల్ల సదానందం, ట్రెజరర్‌గా బండారి సతీశ్, సహాయ కార్యదర్శిగా చామంతుల రాజు, ముఖ్య సలహాదారుగా మాదాసి కుమారస్వామి ఎన్నికయ్యారు.